క్లుప్తంగా

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

మల్దకల్: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ ఫర్టిలైజర్ నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను విక్రయించిన వెంటనే రశీదులను ఇవ్వాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు మండల కేంద్రంలో మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒకేషనల్ పరీక్ష

రాజోళి: పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఒకేషనల్ పరీక్ష నిర్వహించనునట్లు ఎంఈఓ నర్సింహ తెలిపారు. పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిశాయని ఒకేషనల్ కోర్సు పూర్తి చేసిన వారికి పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని వివరించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు బాలికలు 35, బాలురు 63 మొత్తం 98 మంది పరీక్ష రాయనునట్లు ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా జ్యోతి తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు.

పాఠశాలకు బెంచీలు, వాటర్ ఫిల్టర్ వితరణ



రాజోళి: మండలంలోని తుమ్మలపల్లెకు చెందిన హనుమంతు రెడ్డి కుమారులు ఎన్ఆర్ఐలు నాగేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ఎంపీపీఎస్ పాఠశాలకు తోడ్పాటు అందించారు. మంగళవారం పాఠశాలకు బెంచీలు, వాటర్ ఫిల్టర్‌ను ఎన్ఆర్ఐ కుటుంబసభ్యులు వితరణ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హనుమంతు రెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్, ప్రధానోపాధ్యాయుడు సురేష్, గజేందర్ రెడ్డి, విజయ్‌కుమార్, బజారి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



కేటీదొడ్డి: అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు మంగళవారం తెల్లవారు జామున పట్టుకున్నారు. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్ర ఉంద్రాల్‌దొడ్డి గ్రామం నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పెట్రోలింగ్ పోలీసులు ఉంద్రాల్‌దొడ్డి నుంచి చింతలకుంట వైపు ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ట్రాక్టర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

గట్టు: మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన ఇంజన్ల దుబ్బన్న(80) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్ పర్సన్ సరిత గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట గ్రామస్తులు ఉన్నారు.

భగవద్గీత అందరూ చదవాలి



శాంతినగర్: భగవద్గీతను అందరు చదవాలని బాలచంద్ర భాగవతార్ అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ రామాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్ములపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు భగవద్గీత ప్రవచనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ముగింపు సందర్భంగా భాగవతార్ స్వామి భగవద్గీతలోని శ్లోకాలు, వాటి అర్థాలను భక్తులకు వివరించారు. భగవద్గీత చదివినా, విన్నా ఎంతో పుణ్యం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గూడూరు ప్రభాకర్, వెంకటనారాయణ, శివకోటి ప్రసాద్, రమేష్, ఆలయ అర్చకులు బాచ్చులరావు, సునీత దంపతులు, పోస్టు కృష్ణారావు, లలితమ్మ, శేషరత్నం, మాణిక్యం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

పూలే ఆశయాలు సాధిద్దాం



అలంపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో..



అలంపూర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, నాయకులు



గద్వాలలో జ్యోతిరావుపూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

గద్వాల: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కుల సంఘాల నాయకులు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. స్థానిక కృష్ణవేణి చౌరస్తాలో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంబిఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు మున్నాబాష, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, టీజేఎస్ జిల్లా కన్వీనర్ అలూరు ప్రకాష్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో పూలే జయంతిని నిర్వహించారు.

అలంపూర్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ అజయ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తిమ్మోతి, రవి, మద్దిలేటి, రాజు, లోకన్న, సంజన్న తదితరులు ఉన్నారు. సమాజానికి స్ఫూర్తిప్రదాత మహాత్మాజ్యోతిరావు పూలే అని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పూలే జయంతిని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో, సామాజిక సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకలకు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

మల్దకల్: మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు బిజ్వారంలో ఎంపీపీ రాజారెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కేటీదొడ్డి: వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే పాటు పడ్డారని తహసీల్దార్ సుందర్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఆయన పూలేకు నివాళులర్పించారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్‌లో ఎంబిఎం పార్టీ అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు కలీముల్లా ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

రాజోళి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి వేడుకలకు టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిప్పన్న హాజరై నివాళులర్పించారు.

అయిజ: మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ గోల్కొండ నర్సయ్య పూలే జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ చదువుతోనే సమానత్వం, అభివృద్ధి వస్తుందని నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు.

గట్టు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మహాత్మాజ్యోతిరావు పూలే చిత్ర పటానికి తహసీల్దార్లు జుబేర్ అహ్మద్, సుబ్రమణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ ఆవరణలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న హాజరయ్యారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండేరులో జ్యోతిరావు పూలే జయంతిలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం హాజరయ్యారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో, తహసీల్దార్ కార్యాలయం, బస్టాండ్ సర్కిల్‌లో సీఐటీయూ, సీపీఎం, హమాలి సంఘం నాయకులు జ్యోతి రావ్ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ధరూరు: మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మండల అధ్యక్షుడు గోవిందు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



కేటీదొడ్డి తహసీల్దార్ కార్యాలయంలో..



శాంతినగర్‌లో ..



రాజోళిలో ..



అయిజలో..



ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో..



ధరూరులో ..



ఉండవెల్లిలో ..



ఇటిక్యాల మండలం కొండేరులో ..

ముగిసిన 'పది' పరీక్షలు



మానవపాడులో తనిఖీ చేస్తున్న సిబ్బంది



గట్టులో విజయసంకేతం చూపిస్తున్న విద్యార్థులు

ఉండవెల్లి: మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు మంగళవారం ముగియడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్ద కేరింతల కొట్టారు. సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఒకరికొకరు ఆనందాన్ని పంచుకున్నారు.

మానవపాడు: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారంతో పది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్ బాలాజీకృష్ణ కుమార్ తెలిపారు. మొత్తం 286 మంది విద్యార్థులకు 284మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో డిపార్టమెంట్ ఆఫీసర్ వేణుగోపాల్. సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలో మంగళవారం నిర్వహించిన పదో తరగతి సాంఘికశాస్త్రం చివరి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నాలుగు పరీక్షా కేంద్రాల్లో 648 మంది విద్యార్థులకు మొత్తం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆయా పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ రాజు తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

గట్టు: మండల కేంద్రంతో పాటు మాచర్లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో మంగళవారం పది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో 199 మంది విద్యార్థులకు 197 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉన్నత పాఠశాలలో 94 మందికి 94 మంది, మాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 150 మందికి 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పది పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపరి పీల్చుకున్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

గద్వాల క్రైం: అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ అబ్దుల్‌షకుర్ తెలిపారు. రెండు సంవత్సరాల కిందట గద్వాల పట్టణానికి చెందిన నవితను చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన కృపేందర్‌నాథ్‌కు ఇచ్చి వివాహం చేశారు. కొన్ని రోజులు నుంచి అదనపు కట్నం కోసం భార్యను తరుచుగా భర్తతో పాటు వారి కుటుంబసభ్యులు వేధిస్తున్నారు. ఇటీవల పండుగకు పుట్టింటికి వెళ్లిన నవితను అదనపు కట్నం తీసుకొస్తేనే ఇంటికి రావాలని భర్త ఒత్తిడి చేశాడు. దీంతో వేధింపులు భరించలేక బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

గద్వాల క్రైం: యువతి అదృశ్యమైన సంఘటన గద్వాల మండలంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం సంగల గ్రామానికి చెందిన కవిత గ్రూప్స్ పరీక్ష శిక్షణ కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ కోచింగ్ కేంద్రానికి మంగళవారం ఉదయం వెళ్లింది. సాయంత్రం వరకు యువతి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువులు వద్ద వాకబు చేయగా ఎలాంటి సమాచారం తెలియలేదు. దీంతో యువతి తల్లి కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు'



గొర్లఖాన్‌దొడ్డిలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గట్టు: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి, చాగదోన గ్రామాల్లో కంటి వెలుగు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. రెండు గ్రామాల్లో మొత్తం 292 మందికి కంటి పరీక్షలను నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. 12 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయగా, 16 మందికి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపించారు. మండలంలోని ఆరగిద్దలో బుధవారం కంటి వెలుగు శిబిరం నిర్వహించనున్నట్లు సీహెచ్ఓ ఊసేని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, సూపర్‌వైజర్ స్వర్ణలత, ఏఎన్ఎంలు సాలమ్మ, విఘ్నేశ్వరి, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని పెద్దపోతులపాడులో మూడోరోజు మంగళవారం కంటివెలుగు శిబిరం నిర్వహించారు. 133 మందికి కంటి పరీక్షలు, 13 మందికి కంటి అద్దాలు, 8 మందికి కంటి అద్దాల కోసం సిఫార్సు చేశామని డాక్టర్ యాకుబ్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడు రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ అర్చనలు చేశారు. ఉదయం ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కుటుంబసభ్యులతో కలిసి చల్లంగా చూడూ అమ్మా అంటూ ఎల్లమ్మ దేవతకు వేడుకున్నారు. భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కర్నూల్, రాయచూరు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ సత్యారెడ్డి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.



అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్‌లో నిల్చున్న భక్తులు

ఉపాధి హామీ పనుల పరిశీలన



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రవీందర్

గద్వాల రూరల్: మండలంలోని నల్లదేవునిపల్లి(కుర్వపల్లి), పరమాల గ్రామాలలో మంగళవారం జాతీయ ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. నల్లదేవునిపల్లిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించగా, పరమాల గ్రామ పరిధిలో భూమి చదును పనులు చేసినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. ఏపీఎం శివజ్యోతి, పంచాయతీ కార్యదర్శులు అశ్విని, అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని కొండేరు స్టేజీ వద్ద బుధవారం ఉదయం 10:15 గంటలకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు మహేశ్వరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా శాసన మండలి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే అబ్రహం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మత పెద్దలకు సన్మానం



హాజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, జెడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్

అయిజ: పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌కు ఎమ్మెల్సీ చల్లా వెంట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, జెడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనంలో చేసిన అనంతరం మత పెద్దలను సన్మానించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే హక్కు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.